A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి

APTEL 2023/16425

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 89 గురువారం అక్టోబర్ 05 - 2023 పేజీలు 4. వేల :4 /


## ఏపీలో పొత్తులను

# బిజెపి పట్టించుకోవట్లేదా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 4:

ఏపీ బీజేపీ ఫోర్ కమిటీ సమావేశంలో పొత్తులపై ప్రకటన వస్తుందని ఎవరు ఊహించరు ఊహించలేదు కూడా కాకపోతే ఒక చిన్న ఆశ కేంద్ర బిజెపి నుంచి ఏమైనా ఆదేశాలు వచ్చాయేమో లీక్ ఇవ్వండి అని చెప్పారేమోనని ఓ చిన్న ఆశ కాని, కోర్ కమిటీ సమావేశం తరువాత ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి మాట్లాడిన మాటలు వింటే.. పొత్తులపై హైకమాండ్ నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని స్పష్టంగా అర్థమైంది. కనీసం టీడీపీ-జనసేన పొత్తుపై రాష్ట్ర బీజేపీ ఏమనుకుంటుందో కూడా బయటపడనివ్వలేదు పురంధేశ్వరి. పవన్ కల్యాణ్ అభిప్రాయాలను హైకమాండ్‌కు చెబుతామని, తమ నిర్ణయం ఏంటన్నది కేంద్ర బీజేపీ పెద్దల నుంచే వస్తుందని చెప్పారు తప్ప.. రాష్ట్రం తరపున పొత్తుపై ఏమనుకుంటున్నామో చెప్పలేదు. మొత్తానికి కోర్ కమిటీ సమావేశాన్ని అలా ముగించారు.

మరోవైపు పవన్ కల్యాణ్ పొత్తులపై చాలా దూరం వెళ్లిపోయారు. ఇకపై బీజేపీ గురించి ఎదురుచూసే పరిస్థితి ఉండబోదనే క్లియర్ కట్ మెసేజ్ ఇచ్చారు జనసేనాని. 2024 ఎన్నికల తరువాత ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడేది టీడీపీ-జనసేన ప్రభుత్వమేనని తేల్చి చెప్పారు. అంటే.. బీజేపీ కలిసిరాకపోయినా వచ్చే ఎన్నికల్లో గెలుస్తున్నామని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు.




## హౌసింగ్, తయారీ పరిశ్రమల ప్రతినిధులతో సీఎం జగన్ చర్చలు.

-సీఎం జగన్‌ను కలిసిన సబ్‌స్ట్రేట్ మ్యానుఫ్యాక్చరింగ్ సీఈవో, ఫౌండర్ మన్‌ప్రీత్ ఖైరా.

-కంపెనీల ఏర్పాటు కోసం ముందుకొచ్చిన ప్రతినిధులను స్వాగతించిన సీఎం జగన్.



ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 04:
పరిశ్రమల స్థాపనకు ఆంధ్రప్రదేశ్ ఎంతో అనుకూలమని, అందుకు ప్రభుత్వం నుంచి కూడా కంపెనీల ప్రతినిధులకు అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని సీఎం జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం యూఎస్‌కు చెందిన సబ్‌స్ట్రేట్ మ్యానుఫ్యాక్చరింగ్ సీఈవో, ఫౌండర్ మన్‌ప్రీత్ ఖైరా, ఇతర ప్రతినిధులు, ఇండస్ట్రియల్ మంత్రి అమర్నాథ్, తదితరులు తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్‌ను కలిశారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఏపీఐఐసీ సెజ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరికరాలను ఉత్పత్తి చేసే పరిశ్రమను ఏర్పాటుకు గురించి సబ్‌స్ట్రేట్ ప్రతినిధులు, సీఎం జగన్‌తో చర్చలు జరిపారు. ప్రభుత్వం నుంచి వారికి అవసరమైన పూర్తి సహకారం అందిస్తామన్న సీఎం జగన్ తెలిపారు. సీఎంతో జరిగిన సమావేశం అనంతరం సబ్‌స్ట్రేట్ మ్యానుఫ్యాక్చరింగ్ సీఈవో, ఫౌండర్ మన్‌ప్రీత్ ఖైరా మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రితో జరిగిన సమావేశం చాలా స్ఫూర్తిదాయకంగా ఉందని, విశాఖలో ఏఐ ఆధారిత హౌసింగ్, ఏఐ ఆధారిత తయారీ పరిశ్రమలకు సంబంధించి తమ ప్రతిపాదనలకు, ఆలోచనలకు పూర్తి సహకారం ఇవ్వనున్నట్లు సీఎం తెలిపారు. అంతేకాదు ఏపీలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి, విశాఖలో ఆర్అండ్‌డీ కేంద్రాన్ని ఏర్పాటుచేసి స్థానిక యువతలో ప్రతిభను పెంపొందించేదించుకు అవసరమైన అన్ని చర్యలపై కూడా ఈ సమావేశంలో చర్చించామన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, సబ్‌స్ట్రేట్ క్యాపిటల్ పార్ట్‌నర్ సిడ్నీ న్యూటన్, సబ్‌స్ట్రేట్ మ్యానుఫ్యాక్చరింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డెరెక్టర్ మన్‌దీప్ ఖైరా, తదితరులు పాల్గొన్నారు.

## ఆసియా క్రీడలు

### జావెలిన్ త్రోలో పసిడి సాధించిన నీరజ్ చోప్రా

ఆసియా క్రీడల్లో అథ్లెటిక్స్‌లో భారత్ వరుసగా పతకాలను వశం చేసుకుంటోంది. భారత్ ఇప్పటి వరకు 81 పతకాలను సాధించింది. ఇందులో 18 బంగారు, 31 రజత, 32 కాంస్య పతకాలు గెలుచుకుంది. తాజాగా మెన్స్ 4ఐ400 మీటర్స్ రిలేలో భారత్ బంగారు పతకం సాధించడంతో పసిడి పతకాల సంఖ్య 18కి చేరుకుంది. ఉమెన్స్ 4ఐ400 మీటర్స్ రిలేలోనూ భారత్‌కు రజతం దక్కింది. 35 కి.మీ. రేసు వాక్ మిక్స్‌డ్ టీమ్స్ ఫైనల్‌లో భారత్ కాంస్యం గెలుచుకుంది.అంతకుముందు జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా ఈటెను 88.88 మీటర్ల దూరం విసిరి పసిడి పతకాన్ని సాధించారు. మరో జావెలిన్ త్రోయర్ కిషోర్ కుమార్ జెనా ఈటెను 87.54 మీటర్ల దూరం విసిరి రజత పతకం నెగ్గారు.




## ఆహారశుద్ధి పరిశ్రమలను

# ప్రారంభించిన సీఎం జగన్.

-ఈ పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే.

-పరిశ్రమల ఏర్పాటుతో 6,705 మందికి ప్రత్యక్షంగా ఉపాధి.


-పరోక్షంగా 90,700 మంది రైతులకు లబ్ధి.



ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 04:
“ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగాభివృద్ధిలో నేడు మరో కీలక అడుగు పడిందని సీఎం జగన్ ప్రారంభించారు. ఏపీలో 13 ఆహారశుద్ధి పరిశ్రమలను సీఎం జగన్ బుధవారం నాడు వర్చువల్‌గా ప్రారంభించారు. 7 ప్రాజెక్టులకు భూమిపూజతోపాటు మరో 6 ప్రాజెక్టులను తాడేపల్లి క్యాంపు కార్యాలయంల నుంచి వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. మొత్తం 13 ప్రాజెక్టుల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో రూ. 3058 కోట్ల పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. 13 జిల్లాల్లో ఏర్పాటైన పరిశ్రమలతో 6,705 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగావకాశాలు దక్కుతాయని తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు ఎప్పుడు ప్రభుత్వం అందుబాటులో ఉంటుందని, అన్ని రకాలుగా సహకారం అందిస్తామని పేర్కొన్నారు. అందరూ అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని సీఎం భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఏర్పాటవుతున్న పరిశ్రమల్లో స్థానికులకే 75శాతం ఉద్యోగావకాశాలు దక్కుతాయని సీఎం జగన్ పేర్కొన్నారు.

మిగతాది 2లో...

## పవన్ కల్యాణ్‌కు నోటీసులు ఇచ్చిన పోలీసులు



జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు కృష్ణా జిల్లా పోలీసులు నోటీసులు ఇచ్చారు. పెడన బహిరంగ సభకు సంబంధించి ఆయన చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో నోటీసులు అందజేశారు. వైసీపీ ప్రభుత్వం గూండాలను, క్రిమినల్స్ లను పెడన సభలోకి చొప్పించి... రాళ్ల దాడి చేసేందుకు, గొడవలు చేసేందుకు పక్కాగా ప్లాన్ చేసినట్టు తెలుస్తోందని నిన్న పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం జగన్, వైసీపీ నేతలకు, రాష్ట్ర డీజీపీకి, రాష్ట్ర హోంమంత్రికి ఒకటే చెపుతున్నానని... పెడన సభలో ఎలాంటి గొడవ జరిగినా సహించబోమని హెచ్చరించారు.

రాష్ట్ర సుస్థిరత కోసం జనసేన, టీడీపీలు కలిసిన నేపథ్యంలో... దీన్ని చెడగొట్టేందుకు వైసీపీ ప్రభుత్వం పన్నాగాలు పన్నుతోందని పవన్ విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగితే డీజీపీనే బాధ్యత వహించాల్సి వస్తుందని చెప్పారు. పెడన సభలో రాళ్ల దాడి జరిగినా, క్రిమినల్ అటాక్స్ జరిగినా ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఏ సమాచారంతో మీరు ఈ వ్యాఖ్యలు చేశారని నోటీసులో పేర్కొన్నారు. ఏవైనా ఆధారాలు ఉంటే తమకు ఇవ్వాలని చెప్పారు. అసాంఘిక శక్తులను తాము ఉపేక్షించబోమని తెలిపారు. అయితే పోలీసుల నోటీసులకు పవన్ కల్యాణ్ కానీ, జనసేన కానీ ఇంత వరకు సమాధానం ఇవ్వకపోవడం గమనార్హం.

## చంద్రబాబు బెయిల్ సీబీఐ కస్టడీ పిటిషన్లపై

# విచారణ నేటికీ వాయిదా



స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్, సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్లపై విచారణను ఏసీబీ కోర్టు రేపటికి (గురువారం) వాయిదా వేసింది. రేపు ఉదయం 11 గంటలకు తిరిగి ఈ పిటిషన్లను విచారించనుంది. తొలుత చంద్రబాబు తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్ కుమార్ దుబే వాదనలు వినిపించారు. మధ్యాహ్నం తర్వాత సీఐడీ తరఫు న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. ఈ కేసు దర్యాప్తు కీలక దశలో ఉందని, చంద్రబాబు బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేయాలని పొన్నవోలు కోర్టును కోరారు. ఆయనకు బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తారన్నారు. ఈ కేసుకు సంబంధించి రూ.371 కోట్ల దుర్వినియోగం జరిగిందన్నారు. డొల్ల కంపెనీలతో దోచుకున్నారన్నారు. 2017లోనే పన్నుల ఎగవేతపై జీఎస్టీ హెచ్చరించిందని, సీబీఐ విచారణ చేయాలని జీఎస్టీ కోరిందని తెలిపారు.కేసు కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణలో ఉన్న సమయంలోనే 2018లో 17ఏ సవరణ జరిగిందని, ఈ క్రమంలో 17ఏ చంద్రబాబుకు వర్తించదన్నారు. ఈ కేసుకు సంబంధించి ఆధారాలను కోర్టు ముందు ఉంచామని, పూర్తి ఆధారాలతోనే అరెస్ట్ జరిగిందన్నారు. సీమెన్స్‌తో చేసుకున్న ఒప్పందాన్ని జీవో నెంబర్4లో ఎందుకు చూపించలేదని అడిగారు. కేబినెట్ ఆమోదంతో ఎంవోయూ జరిగిందనడం అవాస్తవమన్నారు. ఇరువైపుల వాదనలు విన్న ఏసీబీ న్యాయస్థానం విచారణను రేపటికి వాయిదా వేసింది.

# ఏపీలో పొత్తులను బిజెపి పట్టించుకోవట్లేదా..?

పవన్ కల్యాణ్ గత వ్యాఖ్యలకు మొన్నటి వ్యాఖ్యలకు చాలా స్పష్టమైన తేడా కనిపించింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే.. రానున్న రోజుల్లో పవన్ నోటి నుంచి బీజేపీ ప్రస్తావన రాకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్డీయేతో పొత్తులో ఉంటూనే.. తమతో చర్చించకుండానే టీడీపీతో పొత్తు పెట్టుకుంటున్నట్లు పవన్ కల్యాణ్ ప్రకటన చేయడమే ఏపీ బీజేపీకి పెద్ద షాక్. నిజానికి, ఈపాటికి ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సింది. కాని, పొత్తుల వ్యవహారం అధిష్టానం చూసుకుంటుందంటూ ఓ ప్రకటన చేసి.. ఎప్పటికప్పుడు ఈ వ్యవహారం నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తోంది బీజేపీ. మరోవైపు.. క్షేత్రస్థాయిలో టీడీపీ-జనసేన రెండూ కలిసి వెళుతున్నాయి. టీడీపీ మీటింగ్ అయినా, జనసేన కార్యక్రమం అయినా రెండు పార్టీల జెండాలూ, కార్యకర్తలు కనిపిస్తున్నారు. ఎటొచ్చీ బీజేపీ జెండానే కనిపించడం లేదు. ఇదే కంటిన్యూ అయితే గనక.. ఏ ప్రయోజనం కోరి ఏపీలో జనసేనను కలుపుకొని వెళుతున్నామో అది నెరవేరడం కష్టమని ఏపీ బీజేపీలోని కొందరు నేతలు పరోక్షంగా కామెంట్స్ చేస్తున్నారు. అయినా సరే.. పొత్తులపై రాష్ట్ర బీజేపీ హైకమాండ్‌పై ఒత్తిడి తీసుకురావడం లేదు. కనీసం పొత్తు లేదని చెప్పినా ఎవరి దారి వారు చూసుకోవచ్చు కదా అనే అభిప్రాయం కూడా వినిపిస్తోంది. కాని, ఇప్పట్లో ఈ విషయం తేల్చేలా కనిపించడం లేదు. దాదాపుగా ఎన్నికల ముందే బీజేపీ తన నిర్ణయం చెప్పేలా కనిపిస్తోంది. లేదంటే, చంద్రబాబు కేసుల విషయంలో ఏదైనా పాజిటివ్ వార్త వచ్చి, మళ్లీ ఆపార్టీ యాక్టివిటీ పెరిగితే తప్ప ఈ విషయంపై కదలిక రాకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటికే, పొత్తులపై మీ అభిప్రాయం ఏంటని పవన్ అడగడం మానేసినట్టే. వస్తే సంతోషం అనే మాట ఆల్రడీ పవన్ నుంచి వచ్చేసింది. పైగా ఇది ప్రజలు కోరుకున్న పొత్తు అని కూడా తేల్చేశారు. ఒంటరిగా ఎన్నికలకు వెళ్లినా సీట్లు వస్తాయని, అదే టీడీపీతో పొత్తుతో వెళ్తే కచ్చితంగా అధికారంలోకి వస్తామని సూటిగా చెప్పేశారు. సో, ఇక తేల్చుకోవాల్సింది ఏపీ బీజేపీనే.మరోవైపు ఏపీలో పొత్తులపై వామపక్షాలు ఎదురుచూస్తున్నట్టు కనిపిస్తున్నాయి. బీజేపీ గనక పొత్తు పొట్టుకోం అనే కన్ఫామేషన్ ఇస్తే.. టీడీపీ, జనసేన కూటమితో కలిసి వెళ్లేందుకు వామపక్షాలు రెడీ అవుతున్నాయి. బీజేపీ కంటే కమ్యూనిస్టు పార్టీలకే అంతో ఇంతో ఓటు బ్యాంక్ ఉందన్నది ఆ పార్టీల వాదన. ఏపీలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వామపక్షాలు సాయం చేయడం వల్లే టీడీపీకి రెండు స్థానాలను వచ్చాయని ఆ పార్టీ నేతలు గుర్తు చేస్తున్నారు. ఒకవేళ బీజేపీ నుంచి గనక పొత్తుపై సానుకూల నిర్ణయం రాకపోతే.. టీడీపీ, జనసేన కూటమి వైపు వామపక్షాలు వెళ్లే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే, చంద్రబాబు అరెస్ట్‌పై సంఘీభావం కూడా తెలిపాయి.

వచ్చే ఎన్నికల్లో టీడీపీతో కలిసి వెళ్తున్నామని పవన్ కల్యాణ్ అంత స్పష్టంగా చెప్పిన తరువాత.. ఆ మాట కేంద్ర బీజేపీకి తెలియకుండా అయితే పోదు. కచ్చితంగా దీనిపై డిస్కషన్ కూడా జరిగే ఉంటుంది. కొన్ని సోర్సెస్ చెబుతున్న దానిప్రకారం.. ఏపీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను బీజేపీ అధిష్టానం చాలా జాగ్రత్తగా గమనిస్తోంది. ఎన్డీయేలో భాగస్వామ్యంగా ఉన్న జనసేన.. టీడీపీతో పొత్తు ప్రకటన చేయడంపై అగ్ర నాయకత్వం ఇప్పటికే ఆరాతీసింది. కాని, ఈ విషయం బయటపెట్టకుండా.. ఎక్కడి నుంచి ఎలాంటి లీకులు రాకుండా జాగ్రత్తపడుతోందనైతే అర్థమవుతోంది. ఇంతకీ ఢిల్లీ వెళ్లి పరిస్థితులు వివరిస్తానన్న పవన్ కల్యాణ్ ఇంత వరకు ఢిల్లీ ఎందుకు వెళ్లలేదు? పరిస్థితులు అనుకూలించలేదా? నిజానికి బీజేపీ అగ్రనేతలను పవన్ కాంటాక్ట్ అయ్యారనేది పార్టీలో అంతర్గతంగా చర్చించుకుంటున్న అంశం. అయితే, హైకమాండ్ నుంచి ఆశించినంత సానుకూలత రాలేదని చెప్పుకుంటున్నారు. కేంద్ర బీజేపీ చెప్పిన దాని ప్రకారమే వారాహి యాత్రను అక్టోబర్ 1కి వాయిదా వేసుకున్నారని, పొత్తుపై బీజేపీ పెద్దల నుంచి పాజిటివ్ రియాక్షన్ రాకపోయే సరికి వారాహి యాత్రలో ఇలా రూటు మార్చారని చెప్పుకుంటున్నారు. ఇప్పటికైతే ఇవన్నీ అనుమానాలే. పవన్ కల్యాణో లేదా బీజేపీ హైకమాండ్ పెద్దలో చెబితే తప్ప ఈ విషయంలో నిజానిజాలు బయటకురావు. ఏదేమైనా.. జనసేన, టీడీపీలతో కలిసి వెళ్దామా లేక ఒంటరిగా వెళ్దామా అన్నఅంశంపై క్లారిటీ ఇవ్వకపోవడంతో ఏపీ బీజేపీకి ఎటువైపు స్టెప్ తీసుకోవాలో అర్థం కావడం లేదు. అలాగని టీడీపీతో వెళ్తున్న జనసేనను వదులుకోడానికి మాత్రం బీజేపీ రెడీగా లేదు. ఆ విషయం చాలా క్లియర్‌గా అర్థమవుతోంది. జనసేనాని టీడీపీకి దగ్గరవుతున్నా.. తాము మాత్రం జనసేనతోనే కొనసాగుతామని బీజేపీ ఇప్పటికీ చెబుతోంది. రేపొద్దున పరిస్థితులు డిమాండ్ చేసి, పొత్తుపై కలిసి ముందుకు వెళ్లాల్సివస్తే ఎలా అనే ఆలోచన బీజేపీలో ఉన్నట్టు కనిపిస్తోంది. ఏదేమైనా.. బీజేపీ జనసేనను వదలదలచుకోలేదు. జనసేన టీడీపీని వదిలిపెట్టాలనుకోవట్లేదు. మరి ఈ ట్రయాంగిల్ అలయన్స్ స్టోరీ ఎటువైపు తిరుగుతుందో చూడాలి.

## చంద్రబాబును అనగతొక్కలంటే తిరుగుబాటు వుప్పెనలా మారుతుంది.-భూమా

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 04:
మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడి ని జైల్లో పెట్టి అనగ తొక్కలని ఎంత ప్రయత్నిస్తే తిరుగు బాటు అంతే ఎత్తున వుప్పెనలా ఎగిసిపడ్నుతుందని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి హెచ్చరించారు చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా నంద్యాల పట్టణంలో క్రిస్టియన్ జే ఏ సి రాష్ట్ర అధ్యక్షుడు ఇటెల రామస్వామి అద్వర్యంలో పట్టణంలోని ఆర్ కె ఫంక్షన్ హాల్ నుండి బొమ్మల్సత్రం అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు..ఈ ర్యాలీ కి మాజీ ఎం ఎల్ ఏ భూమా బ్రహ్మానందరెడ్డి,నంద్యాల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మద్దుతు పలికారు...ర్యాలీగా చేరుకున్న జే ఏ సి నేతలతో కలిసి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.. అనంతరం భూమా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వము గత నాలుగేళ్లుగా చేసిన అరాచకాలకు విసిగిన అన్ని వర్గాలు చంద్రబాబుకు మద్దతు పలుకుతున్నారని రాబోయే ఎన్నకల్లో వైసిపి కి డిపాజిట్లు కూడా రావన్న భయంతో పసలేని కేసుల్లో బాబు ను అరెస్ట్ చేసి శునక ఆనందం పొందుతున్నారని అన్నారు..చంద్రబాబు అరెస్ట్ తో తెలుగు దేశం గ్రాఫ్ ఊహించని విధంగా పెరిగి పోయిందని ఇంట్లో




వున్న అందరు బయటకు వచ్చి నిరసన తెలుపు తున్నరన్నరు..ఊహించని ఈ పరిణామానికి తాడేపల్లి ప్యాలెస్ లో జగన్ నిద్ర లేని రాత్రులు గడుపుతున్నారు అన్నారు...ఒక్క రోజు జైల్ లో నిర్భందం పెరిగే కొద్దీ లక్షలలో జనం లో బాబుకి సానుభూతి పెరుగుతోందని భూమా తెలిపారు..ఎన్ని కుతంత్రాలు పన్నినా బాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని,ఇదే స్పూర్తితో ఇదే కసితో రాబోయే ఆర్నెల్లు తెలుగు దేశం క్యాడర్ పని చేసి టిడిపి నీ అధికారంలోకి తెచ్చు కో వాలని భూమా పిలుపు నిచ్చరు..కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబు రాజు, రమేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు ఆదాము, మేకల నాగరాజు కర్నూలు పార్లమెంట్ అధ్యక్షుడు నెహెమ్యా, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతి నిధి రూబెన్, బేతంచెర్ల కౌన్సిలర్ రాంగోపాల్ రాంగోపాల్, నంద్యాల మధు మరియు కౌన్సిలర్ నాగార్జున,మంచాల భాస్కర్ రెడ్డి,మారం వినయ్,విశ్వేశ్వర రెడ్డి,మహేంద్ర రెడ్డి,మద్దికెర కైలాష్,శ్రీనివాసులు (బుజ్జి),కొమ్మ హరి,దస్తగిరి, గోవిందు నాయుడు,గుర్రం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన తాత్కాలిక ఉద్యోగస్తులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 04:
ఎస్ఆర్బిసి మరియు తెలుగంగ ప్రాజెక్టు తాత్కాలిక ఉద్యోగస్తులు
గత ఎనిమిది నెలల నుండి జీతాలు రాక అనేక ఇబ్బందులకు గురి అవుతున్న తాత్కాలిక ఉద్యోగస్తులు సంఘ నాయకులు వైఎస్ఆర్సిపి జోనల్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బిలావత్ శంకర్ నాయక్ తో కలిసి స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఫైనాన్స్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లి వీలైనంత తొందరగా వారి జీతభత్యాలు చెల్లించాలని కోరగా తాత్కాలిక ఉద్యోగస్తుల 8 నెలల జీతాలు వారి ఖాతాలో జమ చేయడం జరిగింది. మా జీతాలు రావడానికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కి తాత్కాలిక ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగస్తులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు తమకు దగ్గరుండి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన బిలావత్ శంకర్ నాయక్ కు కూడా తాత్కాలిక ఉద్యోగస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వీలైతే తొందరగా మీ ఉద్యోగాలు కూడా రెగ్యులర్ గా అయ్యేటట్టు నా వంతు కృషి చేస్తానని అన్నారు . మీరు కూడా మంచి నాయకునికి మంచి ప్రభుత్వాన్ని కి తోడుగా నిలబడాలని ఎమ్మెల్యే వారికి కోరారు.

## అయ్యులూరు గ్రామంలో పొలంబడి కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 04:
నంద్యాల మండలములోని అయ్యలురు గ్రామములో వరి పంట పై బుధవారం పొలం బడి కార్యక్రమము మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో బాగంగా గ్రామ సభ నిర్వహించి పొలంబడి ద్వారా రైతులను తమంతట తామే నిర్ణయము తీసుకునే విధముగా చేయడమే కాక రసాయన మందుల, పురుగు మందుల వాడకం తగ్గించడమే ధ్యేయమని తెలియజేయడం జరిగింది.అలాగే వరి పొలము సందర్శించి రైతులను గ్రూపు లుగా విభజించి బృంద విన్యాసాలలో బాగంగా మిత్ర పురుగులైన అల్లిక రెక్కల పురుగు, సాలీడులు, కందిరీగలు, అక్షింతల పురుగులను గుర్తించడం మరియు వాటి పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు.అలాగే రైతులు పురుగు మందులు ఎక్కువగా పిచికారి చేయడము వలన నష్టం కలిగించే పురుగులు తో పాటు మేలు చేసే



పురుగులు కూడా చనిపోతాయి.కావున రసాయన పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలని రైతులకు సూచించడమైనది. కార్యక్రమంలో భాగంగా రైతులకు జీవామృతం తయారు చేసే విధానాన్ని మరియు జీవామృతం యొక్క ఉపయోగాలు తెలియజేయడం జరిగింది. అలాగే ప్రతి రైతు కూడా కనీసం తమ ఆరోగ్యాన్ని కాపాడు కోవడం కోసమైనా ప్రతి ఒక్కరూ పావు ఎకరా నుండి అర ఎకరాలో పురుగు మందులు వాడకుండా పండించు కావాలని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమము నందు ఏ ఈ ఓ లు ముక్తార్ బాషా, వి ఏ ఏ లు షర్మిల, అనిల్ కుమార్ రెడ్డి మరియు పొలంబడి రైతులు పాల్గొన్నారు.

## ఆహారశుద్ధి పరిశ్రమలను ప్రారంభించిన సీఎం జగన్.

ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రూ.557 కోట్ల పెట్టుబడులకు సంబంధించి సీఎం జగన్ చేతుల మీదుగా భూమి పూజ, ఉత్పత్తి ప్రారంభం, ఒప్పందాలు కార్యక్రమం జరిగాయి. వీటి ద్వారా 2,405 మందికి ప్రత్యక్షంగా ఉపాధి దొరుకుతుందని.. పరోక్షం 90,700 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని సీఎం పేర్కొన్నారు. 12 నియోజకవర్గాల్లో రూ.65 కోట్లతో 13 మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణ పనులను జగన్ ప్రారంభించారు. తిరుపతి జిల్లా కంచరపాలెం దగ్గర రూ.168 కోట్లతో ఏటా 40,000 టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఏర్పాటు చేసిన డీపీ చాక్లెట్స్ యూనిట్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతపురం జిల్లా డి.హీరేహాళ్‌లో రూ.544 కోట్లతో ఎకో స్టీల్ ఇండియా, బాపట్ల జిల్లా కొరిసిపాడు దగ్గర శ్రావణి బయో ఫ్యూయల్ రూ.225 కోట్లు, తిరుపతిలోని నాయుడుపేటలో రూ. 800 కోట్లతో గ్రీన్‌లామ్ సౌత్, శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో రూ. 200 కోట్లతో నాగార్జునా ఆగ్రో కెమికల్స్, తూర్పుగోదావరి జిల్లా ఖండవల్లి దగ్గర రూ. 150 కోట్లతో రవళి స్పిన్నర్స్, శ్రీసత్యసాయి జిల్లా గూడుపల్లి దగ్గర రూ. 125 కోట్లతో యునైటెడ్ ఇండస్ట్రీస్ ఆటో ప్లాస్టిక్, మడకశిర వద్ద రూ. 250 కోట్లలతో ఎవరెస్ట్ స్టీల్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణ పనులను సీఎం జగన్ క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు.

## నంద్యాల పట్టణం 6వ వార్డులో 35లక్షల వ్యయంతో నిర్మించిన సీసీరోడ్డు, డ్రైన్లు, పైప్ లైన్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి ప్రారంభం.

బుధవారం నంద్యాల పట్టణం 6వ వార్డులో స్థానిక కౌన్సిలర్ పురందర్ కుమార్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బుధవారం నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా 35లక్షల రూపాయల అభివృద్ధి పనులను ఘనంగా ప్రారంభించారు. 14లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజ్, అలాగే 21.5లక్షలతో మంచి నీటి పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగింది. వార్డు ప్రజల తరుపున కౌన్సిలర్ ఎమ్మెల్యేకు, ఎమ్మెల్సీకి, చైర్పర్సను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్ పురందర్ కుమార్ మాట్లాడుతూ...నంద్యాల పట్టణంలోని 6వ వార్డులో ఎమ్మెల్యే చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. వాటిని పరిష్కరించేందుకు నిధులను మంజూరు చేయించి అభివృద్ధి పనులను చేపట్టడం, వాటిని వేగవంతంగా నాణ్యతతో పూర్తి చేసి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. నంద్యాల పట్టణంలో అన్ని వార్డులలో అభివృద్ధి. పనులను చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, కౌన్సిలర్ బాషీద్, స్థానిక వైసీపీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



# నంద్యాల అభివృద్ధిపై ఎనీ వేర్ ఎనీ సెంటర్

# చర్చకు నేను సిద్ధం. నీవు సిద్ధమా?

## - శిల్పా కు సవాల్ విసిరిన మాజీ ఎమ్మెల్యే భూమా.




ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 04:
తాను అధికారంలో వున్న ఏడాది న్నరలో శిల్పా రవి అధికారంలో వున్న నాలుగున్నర సంవత్సారాలు లో నంద్యాల అభివృద్ధిపై ఎక్కడైనా ఏ సెంటర్ లో నైనా తాను చర్చకు సిద్ధమని ఎం ఎల్ ఏ సిద్ధమా? అని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా ఎం ఎల్ ఏ శిల్పా రవి కి సవాల్ విసిరారు.

పట్టణంలో ని భూమా స్వగృహంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమా మాట్లాడుతూ తాజాగా ఎం ఎల్ ఏ నిర్వహించిన ప్రెస్ మీట్ లోని అంశాలను తీవ్రంగా ఖండించారు.. సన్ డే ఎం ఎల్ ఏ స్థానికంగా వుండి నిజాలు మాట్లాడాలని హితవు పలికారు. బొమ్మల సత్రంలో నిర్వాసితుల కు తాను అండగా వుంటే జీరించుకొలేక ఏదో మాట్లాడుతున్నారని నిర్వాసితుల పక్షాన ఎం ఎల్ ఏ నిలబడి వారికి సర్దిచెప్పుకోవడం చెయ్యకుండా వందలాది పోలీసులను ఎందుకు పంపారని భూమా ప్రశ్నించారు. తాను అభివృద్ధికి ఎప్పుడు అడ్డుపడలేదని వారికి సరైన వసతులు రహదారి కల్పించి ఖాళీ చేయించాలని మాత్రమే డిమాండ్ చేశానన్నారు. తాను అధికారంలో వున్న ఏడాదిలో పార్కులకు వంతెనలు రోడ్లకు అనేక రకాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడి తే ఈ రోజు తాను ఏదో చేశానని చెప్పుకుంటూ పదేపదే తామేదో అడ్డ పడుతున్నామని కోర్టుకు వెళ్ళమని నీచాటి నీచమైన అబద్ధాలు చెప్పడం ఎం ఎల్ ఏ కి మంచి పద్దతి కాదన్నారు. మెడికల్ కాలేజ్ విషయంలో స్తల సేకరణ విషయం పై పలుమార్లు తాను చెప్పిన ఏదో అడ్డుపద్దనని చెప్పుకోవడం తగదన్నారు. ఎవరో వచ్చి ఏదో చేస్తే నేను గెలిచానన్న మీరు ఆరోజు జగన్ నంద్యాలకు వచ్చి ఏదో చెయ్యాలని అనుకుంటే మీరు గెలిచి రా అని భూమా ప్రశ్నించారు. ఇప్పటికైనా చెబుతున్నా మీ నాన్నను నాపై పోటీకి పెట్టు వచ్చే ఎన్నికల్లో నంద్యాలలో గెలువు చూద్దాం అంటూ భూమా సవాల్ విసిరారు. డబ్బు తో రాజకీయం చేస్తున్నావ్, డబ్బు లేకుండా వచ్చే ఎన్నికల్లో పోటీ చేసి నాపై గెలిచే దమ్ముందా అంటూ భూమా శిల్పా రవి నీ ప్రశ్నించారు. కౌన్సిల్ సమావేశంలో మీ కౌన్సిలర్ పశువులను కొన్నట్లు కొన్నమని బహిరంగంగా చెబుతుంటే మీరు రేపు ప్రజలను సైతం పశువులు మాదిరి చూస్తారు. ఇదే గా మీ రాజకీయం అంటూ ఎద్దేవా చేశారు..మీ డబ్బు రాజకీయాలు మాని అబద్ధాలు విడనాడి రాజకీయం చెయ్యాలని భూమా హితవు పలికారు..సమావేశంలో తెలుగుదేశం నేతలు పాల్గొన్నారు



# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు.

## - ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ అక్టోబర్ 04:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డు దేవనగర్ నందు 151 వ రోజు వార్డు కౌన్సిలర్ మేష చంద్రశేఖర్ మాజీ కౌన్సిలర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని ప్రజలతో మమేకమై కలిసి మాట్లాడి గత ప్రభుత్వమునకు మరియు ప్రస్తుత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించి, ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య దళారీ వ్యవస్థ లేకుండా, మధ్యవర్తి లేకుండా, లంచాలు లేకుండా, అర్హత కలిగిన ప్రతి ఒక్క పేదవారికి సంక్షేమ పథకాలును అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని ప్రజలకు వివరించడం జరిగింది.

ఈ సందర్భంగా నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పరుగులు పెడుతుందని ప్రతిపక్షా తెలుగుదేశం నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలే ధ్యేయంగా మాట్లాడుతున్నారని కరోనా సమయంలో తెలుగుదేశం ఏ ఒక్క నాయకుడు ప్రజల కష్టాలను చూడలేదు కానీ వైయస్సార్ ప్రభుత్వం మంచి చేస్తుంటే చూసి ఓర్వలేని తెలుగుదేశం నాయకులు పేద ప్రజలకు ఇస్తున్న ఇంటి స్థలలపై కూడా రాజకీయం చేయడం చూస్తుంటే ప్రజలు కష్టాలను గుర్తించలేని విల్లు ఇప్పుడు నీతులు చెబుతుంటే దయ్యాలు వేదాలు వర్ణించినట్టు ఉందన్నారు గడపగడపకు ప్రభుత్వం ప్రతి వార్డుకు ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఎలా కత్తిరించాలా అనే ఆలోచనతో పరిపాలన చేయగా నేడు మన జగనన్న ప్రభుత్వం అర్హులను వెతికి మరీ లబ్ధి చేకూర్చుతోందన్నారు. పారదర్శక పాలన అంటే ఇదే అని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మా భూమిస, రాష్ట్ర ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, రెండవ క్లస్టర్ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, కో ఆప్షన్ సభ్యులు ,వైసిపి కౌన్సిలర్స్ వార్డ్ ఇన్చార్జిలు మరియు ప్రభాకర్ ,దేవనగర్ భాష ,కార్ రవికుమార్, రవికుమార్, వార్డు వైసిపి నాయకులు షాలి, మద్దిలేటి, శికామణి, ఇమ్మానియేల్ అనిల్ రామాంజనేయులు శ్రీనివాసులు ప్రభుదాస్ దేవ భక్తుడు సచివాలయ సిబ్బంది వాలంటరీలు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ అక్టోబర్ 04:
నంద్యాల మండలం రాయమాల్పురం గ్రామంలో 4కోట్ల 40లక్షలతో మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన ఎంపీ, ఎమ్మెల్యేమిల్లెట్స్కు అత్యధిక ప్రాధాన్యత నిస్తూ మన దైనందిన ఆహారంలో పోషకాహారాన్ని తీసుకోవాలని అందరు ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి మిల్లెట్స్ పంటను సాగు చేసేందుకు అలాగే వాటిని ప్రాసెసింగ్ చేసేందుకు ప్రత్యేక యూనిట్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా బుధవారం తాడేపల్లి కార్యాలయం నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి 2958.69 కోట్ల రూపాయలతో వివిధ జిల్లాల పరిదిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, సెకెండరీ మిల్లెట్ యూనిట్లను వర్చువల్ విధానంలో ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా నంద్యాల మండలం రాయమాల్పురం గ్రామంలో 4కోట్ల 40లక్షల వ్యయంతో నిర్మించనున్న మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్కు ఎంపి పోచాబ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమున్, మైనార్టీ సంక్షేమ అభివృద్ధి సలహాదారు హబిబుల్లా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులకు లాభదాయకమైన పంటలను సాగుచేసుకొనేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తూ ప్రధానంగా చిరుదాన్యాల వైపు రైతులను, ప్రజలను దగ్గర చేసేందుకు వాటిని ఆహారంగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. నాటి పాత కాలంలో మిల్లెట్స్ను అధికంగా ఆహారంగా తీసుకొనేవారని వాటి ప్రాధాన్యతను గుర్తించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో మిల్లెట్స్ వినియోగాన్ని పెపొందించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలు



మిల్లెట్స్ను వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి,, రాష్ట్ర మార్కెఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ చైర్మన్ డా. కల్లూరి రామలింగారెడ్డి, ఏపీఎస్పీ డీసీఎల్ డైరెక్టర్ డా. శశికళరెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, వ్యవసాయ శాఖ అధికారులు, డీఆర్డీఏ పీడీ శ్రీధర్రెడ్డి, తదితర శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు

# ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను చేరవేస్తున్న ఆటోలు సీజ్, 29,200/- జరిమాన.

## -వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి. -జిల్లా ఎస్పీకె.రఘువీర్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 04:
నంద్యాల పోలీసు వారు నంద్యాల జిల్లా ఎస్పీ కె .రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు రహదారి ప్రమాదాలు నివారణ కొరకు ప్రతి రోజు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ట్రాఫిక్ నియంత్రణకు ,రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రజలకు,విధ్యార్థులకు, ఆటో డ్రైవరులకు మొదలగు వారికి ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేస్తూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకొని దాన్ని కంట్రోల్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ కొంతమంది ట్రాఫిక్ నిభందంలు పాటించకుండా ప్రమాదాలకు గురౌతున్నరు. కొంతమంది ఆటొలలో బైక్ ల పైన మరియు ఇతర వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను లేదా తమవారిని ఎక్కించుకొని ప్రయాణం చేయడం ఎక్కువ మంది ప్రమాదానికి గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారు.

అంతేకాక ఆటొలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించుచున్నారు.

నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ప్రమాదాలు నివారణ కొరకు ప్రతి రోజు విజిబుల్ పోలీసింగ్ లో ఆటొలలో,బైక్ లపై ఇతర వాహనాలపై పరిమితికి మించి ప్రయాణికులను చేరవేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు.

ఇందులో బాగంగా నంద్యాల టౌన్ డిఎస్పి సి .మహేశ్వర్ రెడ్డి గారి పర్యవేక్షణలో నంద్యాల 3 టౌన్ సిఐ నరసింహులు ఆధ్వర్యంలో వారి సిబ్బంది సహాయంతో స్పెషల్ డ్రైవ్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఓవర్ లోడుతో ( పరిమితికిమించి ) ప్రయాణికులను చేరవేస్తున్న 05 ఆటొలను సీజ్ చేసి నంద్యాల ఆర్టీవో అప్పగించడం జరిగింది.

వాటికి సంబందించిన వివరాలు

1) %ూూా 21 ుశ% 0924 ఆటొకు 3000/-
2) %ూూా 21 ు% 7943 ఆటొకు 7800/-రూపాయలు
3) %ూూా 39 ఖ%5350 ఆటొకు 8200/-రూపాయలు
4) %ూూా 21 ుణ% 1108 ఆటొకు 10,200/-రూపాయలు
5) ఈ ఆటోకు ఆర్టీవో నుండి ఫైన్ రాలేదు

పైన తెలిపిన ఆటోలను నంద్యాల 3 టౌన్ పోలీస్ వారు సీజ్ చేసి ఆర్టీవో కు అప్పగించడం వలన పరిమితికి మించి ప్రయాణికులను తరలించిన వారిపై చట్ట ప్రకారం నాలుగు ఆటోలకు కలిపి మొత్తం 29,200/- ల రూపాయలను జరిమాన విదించడం జరిగింది.

ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ప్రమాదాలలో ఎక్కువగా వాహనదారులు ,ప్రయాణికులుప్రమాదాలకు గురవుతూ ఎక్కువ ప్రాణా నష్టం మరియు గాయాల పాలౌతున్నారని,నంద్యాల టౌన్ మరియు జిల్లాలో రహదారులు పై రహదారి ప్రమాదాల నివారణ కొరకు బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని అక్కడ ప్రమాద



సూచికలను ఏర్పాటు చేయడం జరిగిందని,కావున ప్రజలు వాటిని గమనించి ప్రయాణాలు చేయాలని తెలియజేశారు.

క్రాస్ రోడ్డుల వద్ద ప్రజలకు అవగాహన కొరకు ఏర్పాటు చేసిన సిగ్నల్ బోర్డ్ లను గమనించాలని , రహదారి ప్రమాదాలలో ఎక్కువగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురవటం వలన ప్రాణాలు కోల్పోతున్నారని,

కావున ప్రతి ఒక్కరూ హెల్మెట్లు , సీట్ బెల్ట్ ,రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ప్రమాద సమయాలలో ప్రాణాపాయం జరగకుండా కాపాడుకోగలుగుతారని,

ఆటోలలో పరిమితికి మించి ప్రయాణం చేయడం, డ్రైవర్ కు ఇరు ప్రక్కన ప్రయాణికులను కూర్చోబెట్టుకుని ఆటో డ్రైవ్ చేయడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, కావున ప్రజలు ఓకే




ఆటోలో ఎక్కువమంది ప్రయాణించడం మానుకోవాలని, డ్రైవర్ కు ఇరుపక్కల కూర్చుని ప్రయాణించడం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రహించి ప్రయాణం చేయాలని తెలియజేశారు.

ట్రాఫిక్ నియమని నిబంధనలు గురించి విద్యార్థి దశ నుండి అవగాహన కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో స్కూలలో కాలేజీలలో రహదారి ప్రమాదాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలియజేశారు.

రహదారి ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదములు జరగటం వలన మరణాలు అంగవైకల్యాలు సంభవిస్తున్నాయని కావున ప్రతి ఒక్కరూ వేగం వద్దు ప్రాణం వద్దు అనే విషయాన్ని గ్రహించి సురక్షితంగా గమ్యం చేరాలని తెలియజేశారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పనులను వెంటనే పూర్తి చేయండి.

## -నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 04:
కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాల పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నంద్యాల పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ (దిశ) కమిటీ చైర్మన్ పోచా బ్రహ్మానంద రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో దిశ కమిటీ సమావేశం చైర్మన్ అధ్యక్షతన జరిగింది. ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ 25 శాఖలకు సంబంధించి 43 సంక్షేమ పథకాల కింద మంజూరు చేసిన పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. జల జీవన్ మిషన్, వ్యవసాయం, పంచాయితీరాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, డిఆర్డీఏ, వైద్య ఆరోగ్య, జాతీయ రహదారులకు సంబంధించి కేటాయించిన పనులు పూర్తి చేస్తే సంబంధిత పథకాల కింద మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఉయ్యాలవాడ మండలంలో జల్జీవన్ మెషిన్ కింద పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. కృష్ణా జిల్లా నుండి రైతు రథం వాహనాన్ని తెప్పించేందుకు శ్రద్ధ తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు.
ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ బుగ్గ నుండి కైపా నుండి గిద్దలూరు వెళ్లే రహదారి పనులకు టెండర్లు పిలిచి పనులు పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ దిశా, సంసాద్ ఆదర్శ యోజన పథకాలకు సంబంధించి ఇన్చార్జి అధికారులకు ముందస్తుగా జడ్పీ స్థాయిలో సమావేశాలు నిర్వహించుకుని కోఆర్డినేషన్ కమిటీ ముందుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈఓ ను ఆదేశించారు. నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమం క్రింద జెఎస్వై పథకం ద్వారా గర్భవతిగా వున్న ప్రతి మహిళకు ఆర్థిక సహాయం అందాలన్నారు. జిల్లాలో ఇంకా ఆరు శాతం పెండింగ్ ఉండడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వెంటనే పూర్తి చేయాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఐ ప్యాక్ కింద ప్రతిపాదనలు పంపిన రోడ్ల వివరాలు తెలపాల్సిందిగా పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ ని సూచించారు. ఓర్వకల్లు, తమ్మరాజు




పల్లె మీదుగా వాటర్ పైప్లైన్లు వెళ్తున్నాయని... నీటి సరఫరా చేసిన కు చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని సూచించారు. గడివేముల మండలంలో సొంత స్థలం ఉన్న లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునేందుకు ముందుకు వస్తున్నారని చర్యలు తీసుకోవాలని హౌసింగ్ శాఖ పిడిని సూచించారు. నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని పాఠశాలలకు నైట్ వాచ్మెన్ సిబ్బంది కొరత ఉందని సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డీఈఓ ను సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు



# ఈనెల 15వ తేదీ నంద్యాలలో రాష్ట్రస్థాయి చెస్ పోటీలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 04:
ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో ఈనెల 15వ తేదీ రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి చెస్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం రామకృష్ణ డిగ్రీ కళాశాలలో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఈ పోటీల వివరాల కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.
నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పివి సుధాకర్ రెడ్డి ,సోమేశ్వర నాగరాజు రాష్ట్ర చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి మరియు నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ రామకృష్ణారెడ్డి, రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆరు వయసు కేటగిరీలలో బాల బాలికలకు వేరువేరుగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీలలో విజేతలకు బహుమతులతో పాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున జాతీయ స్థాయిలో పాల్గొనే జట్ల ఎంపికలు కూడా ఈ పోటీల ద్వారానే నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఈనెల 10వ తేదీ లోపు ఎంట్రీలు నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని నంద్యాల జిల్లా పరిసర ప్రాంతాల చెస్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 9010451585.

# అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో బతుకమ్మ చీరల పంపిణీ

సదాశివనగర్
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో బుదవారం బతుకమ్మ చీరల పంపిణీ చేయడం జరిగింది .పేదింటి ఆడబిడ్డలకు ఈ బతుకమ్మ పండుగ కానుకగా తెలంగాణ ఆడపడుచులు సారెను ప్రభుత్వం తరఫున ఆడబిడ్డలందరికీ పంపిణీ చేయాలని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు బొల్లిపల్లి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పైడి జానకి జనార్ధన్, ఉప సర్పంచ్ చింతల లక్ష్మీపతి, ఎంపీటీసీలు ఎడ్ల రేణుక నర్సింలు, సంకరి లక్ష్మీ రాజలింగం, సొసైటీ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు సాధిక్ అలీ, సిద్ధిరాములు, రైతుబంధు అధ్యక్షులు శేకెలి బాలరాజు, గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఆస మహేష్, మరియు వార్డు మెంబెర్స్ ,గ్రామ మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భూమా ఆధ్వర్యంలో 22వ రోజుకు చేరుకున్నరిలే నిరాహార దీక్షలు.

## -దీక్షకు మద్దతు పలికిన హిజ్రాలు, క్రిస్టియన్ జేఏసీ నాయకులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ అక్టోబర్ 04:
మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 22వ రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షల్లో 22వ రోజు బుధవారం నియోజక వర్గములోని వివిధ సంఘం నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు. దీక్షకు హిజ్రాలు మద్దతు పలికారు.
ఈ సందర్భంగా దీక్షలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, మాట్లాడుతు 22వ రోజు ధీక్షలో పాల్గొన్న వివిధ సంఘంల నాయకులకి, మహిళలకు కృతజ్ఞత తెలియజేసారు. ఈ సందర్భంగా భూమా మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన ప్రారంభంలోనే ప్రజా వేదిక కూల్చి విధ్వంసానికి నాంది పలికింది అన్నారు. సంక్షేమం పేరుతో పేదలందరిని కొంత కాలం మభ్యపెట్టి అన్ని రకాలుగా వారిపై భారం మోపరన్నరు. ప్రజా శ్రేయస్సు పక్కన పెట్టీ ప్రతిపక్షాలను ప్రశ్నించే వారిని వేదించడమే పనిగా పెట్టుకున్నారు. అన్నారు. ప్రతినిత్యం రాష్ట్రంలో విధ్వంసాలు జరుగుతుంటే ప్రజలు మనశ్శా ఓ లేకుండా బ్రతుకుతున్నారు అన్నారు. విద్యుత్తు బిల్లులు పెంచి రేషన్ కార్డులు రద్దు చేసి సంక్షేమ పథకాలను సగానికి తగ్గించి నవ మోసాల



ప్రభుత్వంగా వైసిపి ప్రభుత్వం రికార్డు నమోదు చేసుకుంది అన్నారు. గతంలో ఎ ప్రభుత్వం,పార్టీ ఇంత కొద్దీ సమయములో ప్రజా వ్యతిరేకత చూడలేదని,వైసిపి పార్టీని రాబోయే ఎన్నికల్లో బంగళా కాతంలో కలపడం ఖాయం అన్నారు..తనపై వైసిపి ప్రభుత్వము పై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత గమనించి చంద్రబాబు అరెస్టుకు ప్లాన్ చేశారన్నారు..అయితే జగన్ ఊహించని రీతిలో ప్రజల్లో తిరుగుబాటు వచ్చిందని చంద్రబాబుకు మద్దతుగా నిరసన పెల్లుబుకుతున్నదని భూమా అన్నారు ..రిలే నిరాహారదీక్ష ల ద్వారా మద్దతు పలికి బాబుకు మద్దతు పలకడం గొప్ప విషయమన్నారు. రాబోయే ఎన్నికల్లో యువత,మహిళలు పెద్ద ఎత్తున ఓటింగ్ లో పాల్గొని జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. సాయంత్రం దాకా కొనసాగిన ధీక్షలో పాల్గొన్నవారికి నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. కార్య క్రమంలో 8 వార్డ్ ఇంఛార్జి ఉప్పరి సురేష్ కుమార్,37 వార్డ్ టీడీపీ ఇంఛార్జి మంజుల వెంకట స్వామి,మాజీకౌన్సిలర్ రవి కుమార్, గిరిష్ బాబు,కళ్యాణ్,సంచిబట్టల అలీ,సలాం ఖాన్,దాసు,ఆది నారాయణ,నరసింహుడు,అంజాద్,అక్బర్ వలి మరియు టీడీపీ నాయకులు, మహిళలు భారీఎత్తున పాల్గొన్నారు.



# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

బొల్లారం )
ఆరు గ్యారెంటీలతో పార్టీకి ప్రజల్లో క్షేత్రస్థాయిలో పెరిగిన ఆదరణ చూస్తే రబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని కాంగ్రెస్ నేత బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి అన్నారు..ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆటలు ఇక సాగవని,కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి బీజేపీ-బీఆర్ఎస్ మిత్ర పక్షాలను ఇంటికి పంపడమే తమ ధ్యేయమని అన్నారు.,సుస్థిర పాలన అంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆరు గ్యారెంటీల ద్వారా రాష్ట్ర ప్రజలకు ప్రతిఒక్కరికి లబ్ది చేకూరుతుందని తెలిపారు. తమ పార్టీ బూత్ స్థాయి నుండి నియోజకవర్గాల వరకు రాష్ట్ర వ్యాప్తంగా చాలా పాటిష్టంగా ఉందని ధీమా వ్యక్తం చేసారు. ఈ దశాబ్ద కాలంగా పార్టీకి అండగా నిలపడ్డ కార్యకర్తలను కడుపులో పెట్టుకుని చూసుకునే బాధ్యత అధిష్టానం మరియు మేము తీసుకుంటామని ఆయన హామీనిచ్చారు.

# చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ నాయకులకు మద్దతు తెలిపిన మండల శ్రీరాములు



చేర్యాలబీ)చేర్యాల,కొమురవెల్లి,మద్దూరు, దూల్మిట్ట, మండలాలను కలుపుకుని చేర్యాల మండలాన్ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఇరువర్గాల జేఏసీ ల ఆధ్వర్యంలో చేర్యాలలోని అంబేద్కర్ విగ్రహం వద్ద, పాత బస్టాండ్ వద్ద కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా పాత బస్టాండ్ వద్ద దస్తవేజులేకరుల సంఘం సభ్యులు, అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థులు కూర్చోగా.. ఆప్కో మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నేత మండల శ్రీరాములు దీక్షలకు మద్దతు తెలిపారు .చేర్యాల రెవెన్యూ డివిజన్ గా చేయడానికి తాను పూర్తిస్థాయిలో మద్దతు పలుకుతున్నానని తెలిపారు. చేర్యాల ప్రజల చిరకాల వాంఛ అయిన రెవెన్యూ డివిజన్ సాధించడం ఈ విషయాన్ని రాష్ట్ర అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి మాట్లాడుతానని రెవెన్యూ డివిజన్ వచ్చేలా కృషి చేస్తానని ఇరువర్గాల జేఏసీ నాయకులకు హామీ ఇచ్చారు.